01ATP30F_01ATP30F.qxd 30-12-2023 PM 11:10 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 31 డిసెంబర్ 2023 పేజీలు : 04

కదిరి అధికార పార్టీలో హై టెన్షన్

- కొనసాగుతున్న రాజీనామాల పరంపర
- స్వార్థపూరితమైన నాయకునికి టికెట్ కేటాయిస్తే చూస్తూ ఊరుకోం
- కొండంత భరోసా అండగా నిలబడిన నాయకునికే టికెట్టు కేటాయించాలి
- పార్టీ అధిష్టాన ఆలోచన విరమించుకోవాలి
- ఎమ్మెల్యే సిద్దారెడ్డికే మరోసారి అవకాశం కల్పించాలి
- పార్టీ నిర్ణయం మార్చుకోకుంటే సభ్యత్వాలకు సైతం రాజీనామా చేస్తాం
- అధికార పార్టీ నాయకుల హెచ్చరిక

కౌన్సిలర్ల రాజీనామాతో ఖాళీగా దర్శనమిస్తున్న కౌన్సిల్ మీట్

కదిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైకాపా అధిష్టానం ప్రకటించే నిర్ణయంతో కదిరి అధికార పార్టీలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కాదని ఇతరులకు అవకాశం కల్పించే విధంగా సంకేతాలు వస్తుండటంతో ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు జీర్ణించుకోలేక పోతున్నారు. అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా తప్పుడు నివేదికలతో రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తికి టికెట్టు కేటాయించే నిర్ణయాన్ని విరమించుకోకుంటే కదిరిలో పార్టీ మనుగడ ప్రశ్నార్థకరంగా మారుతుందని ఆ పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలో 16 మంది కౌన్సిలర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. రూరల్ ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డితోపాటు సర్పంచులు ఎంపిటిసిలు తమ పదవులకు రాజీనామా చేశారు. గాండ్లపెంట, నంబుల పూలకుంట మండలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించాల్సిన కౌన్సిల్ మీట్ కౌన్సిలర్లు లేక వెలవెలబోయింది. తె లుగుదేశం పార్టీ కౌన్సిలర్లు తప్పా అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు రాలేదు. ఇప్పటికే వారు తమ పదవులకు రాజీనామాలు చేయడంతో కౌన్సిల్ మీట్ వెలవెలబోయింది. దీంతో అధికారులు ఫోరం లేక కౌన్సిల్ మీట్‌ను వాయిదా వేశ్శారు. నల్లచెరువు, తనకల్లు తలుపుల మ ండలాల్లో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేశారు. మున్సిపాల్టికి చెందిన కౌన్సిలర్లు పార్టీ అధిష్టానంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. బెంగుళూరులో వ్యాపారం చేసుకుంటూ పార్టీకి చెందిన వ్యక్తిని నామమాత్రపు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ తమ నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా న్నరు.

స్వార్థ నాయకునికి టికెట్టు ఇస్తే చూస్తూ ఊరుకోం..నల్లచెరువు మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు

పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం పట్ల నల్లచెరువు మండలంలో పలువురు ప్రజా ప్రతినిధులు పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు, టెంపుల్ చైర్మన్, డైరెక్టర్, సర్పంచులు ఆందోళన వ్యక్తం చేస్తూ తమ పదవులకు రాజీనామా చేశారు. శనివారం ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి రమణారెడ్డితోపాటు వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచులు, ఆరుగురు ఎ ంపిటిసిలు, పాలపాటి దిన్నె ఆ లయ కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జయచంద్రరెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, చంద్రారెడ్డి, వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శంకర, ఓబిసి కార్పోరేషన్ డైరెక్టర్ తాతం ధనుంజయ తదితరులు తమ పదవులకు రాజీనామా చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కష్ట కాలంలో కొండంత భరోసా కల్పించిన సిద్దారెడ్డికే మరోసారి అవకాశం కల్పించాలని, గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన అత్తారు చాంద్‌బాషా ప్లేట్ ఫిరాయించి అధికార పార్టీలోకి వెళ్లారని, అప్పట్లో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే సిద్దారెడ్డి అండగా ఉ ంటూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నిలబడ్డారని, ఈ విషయం పార్టీ అధిష్టానం గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా అధిష్టానం తమ నిర్ణయాన్ని విరమించుకుని నియోజకవర్గం స్థాయి నాయకులు, మాజీ మంత్రి షాకీర్, పూల శ్రీనివాసులురెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బత్తల హరిప్రసాద్ వారి సూచనల మేరకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి అభిప్రాయాలను తీసుకుని ఒకవేళ టికెట్టు మార్పు చేయాలనుకున్నప్పుడు మైనార్టీ అభ్యర్థులకు ప్రకటిస్తే పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా తప్పుడు నివేదికలతో అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. మరోవైపు వైకాపా నాయకులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనామకుడికి టికెట్టు కేటాయిస్తే సహకరించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

అధిష్టాన ఏకపక్ష నిర్ణయం విరమించుకోవాలి : తనకల్లులో మూకుమ్మడి రాజీనామాలో ప్రజా ప్రతినిధులు

ఎమ్మెల్యే సిద్దా రెడ్డికి టికెట్టు కేటాయించే అవ కాశం లేక పోవ డంతో తనలకల్లు ఎంపిపి కౌశల్య, ఎంపిటిసిలు, సర్పంచులు, సిం గిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు తదితరులు తమ పదవులకు రాజీనామా చేసి అధికారులకు అందజేశారు. పార్టీ అధిష్టానం ఏకపక్ష నిర్ణయాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించ కూడదని ఈ సందర్భంగా పలువురు తెలిపారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డికే టికెట్టు ఇస్తే గెలిపించుకుంటామని వారు తెలిపారు.

నల్లచెరువులో, తనకల్లులో రాజీనామాలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు, తలుపులలో రాజీనామా చేస్తున్న ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసిలు

తలుపులలో ప్రజా ప్రతినిధులు రాజీనామా :

తలుపుల ఎంపిపి రఫి నాయక్‌తోపాటు వైస్ ఎంపిపి ఇద్దరు ఎంపిటిసిలు, 9 మంది సర్పంచులు సింగిల్ విండో డైరెక్టర్లు తమ పదవులకు రాజీనామా చేసి ఆ లేఖలను అధికారులకు అందజేశారు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం పట్ల విమర్శలు గుప్పించారు. రాజకీయాలకు ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తికి టికెట్టు ఎలా కేటాయిస్తారని ధ్వజమెత్తారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోలేని వ్యక్తికి టికెట్టుకేటాయించే అవకాశం ఉండటం దౌర్భాగ్యమన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికార పార్టీలో ఎమ్మెల్యే టికెట్ల వ్యవహారం తారా స్థాయికి చేరడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో గందరగోళ వాతావరణం నెలకొందనడంలో ఎలాంటి సందేహం లేదు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం పట్ల ఆ పార్టీ నాయకులు వేచి చూడాల్సిందే.

కౌన్సిల్‌మీట్‌కు కమీషనర్ రాలేదని బాయ్‌కాట్ చేసిన అధికారపార్టీ సభ్యులు

కౌన్సిల్‌హాల్‌లో వేచి వున్న టిడిపి కౌన్సిలర్లు

హిందూపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కమీషనర్ గైర్హాజర్ కారణం చెబుతూ అధికారపార్టీ సభ్యులు బాయ్‌కాట్ చేశారు. నెలవారి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం స్థానిక కౌన్సిల్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీ వుల్లా, వైసిపి, టిడిపి కౌన్సిలర్లు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైనప్పటికీ మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్ హాజరు కాకపోవడంపై అధికారపార్టీ సభ్యులు అభ్యంతరం లేవనెత్తారు. ఇన్‌చార్జ్ కమీషనర్‌గా వ్యవహరించిన డిఇఇ వెంకటరమణ మాట్లాడుతూ కమీషనర్ తన చాంబర్‌లో వీడియోకాన్ఫరెన్స్‌లో బిజీగా వున్నందున రాలేకపోయారని వివరణ ఇచ్చారు. దీనికి సంతృప్తి చెందని అధికారపార్టీ సభ్యులు ప్రజా సమస్యలపై చర్చించేందుకు కమీషనర్ రాకపోవడం ఏంటని, వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రత్యామ్నాయంగా ఇతర అధికారులను కూర్చోబెట్టి కౌన్సిల్ మీట్ ప్రాధాన్యతను గుర్తించాలని స్పష్టం చేశారు. ఈ సమాచారం కమీషనర్‌కు సంబంధిత అధికారులు తెలుపగా వీడియోకాన్ఫరెన్స్ నుండి రావడం వీలు కాదని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో మొత్తం వైసిపి కౌన్సిలర్లు అందరూ నిరసనగా కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు. అయితే సమావేశం జరగకున్నా అందరూ హాజరు పట్టికలో గౌరవవేతనాల కోసం సంతకాలు చేయడం విశేషం. మరోవైపు తెలుగుదేశం పార్టీ విపక్ష నాయకులు దివి రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కౌన్సిలర్లు మధ్యాహ్నం 12 గంటల వరకు కౌన్సిల్ హాల్‌లోనే వేచి వున్నారు. రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు చర్చించాల్సిన కీలకమైన సమావేశానికి కమీషనర్ రాకపోవడం సరైందికాదని అదేవిధంగా అధికారపార్టీ కౌన్సిలర్లే బహిష్కరించి పోవడం ఏంటని సూటిగా ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పెరిగిపోయాయని వీటిని తీర్చేందుకు మన వంతు బాధ్యతగా ప్రయత్నించకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్ మద్దన జయప్ప తదితరులు మాట్లాడుతూ వీడియోకాన్ఫరెన్స్‌కు తప్పనిసరిగా కమీషనర్ వుండాలన్న నిబంధన ఏమి లేదని, కౌన్సిల్ సమావేశానికి కమీషనర్ హాజరు కాకుండా నిర్లక్ష్యం వహించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై కమీషనర్‌ను వివరణ కోరగా వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి, మున్సిపల్ డిఎంఎ, ఇతర ఉన్నతాధికారులు లైన్‌లో వున్నందున హాజరు కావడం వీలుకాలేదని చెప్పి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశానని అయినా తానే సమావేశానికి రావాలని చెప్పడం సరైంది కాదన్నారు.

కండువా మారింది...కళ్లెం దొరికింది..!

- న్యాయవాది శ్రీనివాసులు చేరికతో పెద్దారెడ్డికి పట్టు..!

శ్రీనివాసులును పార్టీ కండువాతో స్వాగతిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. ఎమ్మెల్యేకు ఇరువైపులా న్యాయవాదులు శ్రీనివాసులు,భాస్కరరెడ్డి

తాడిపత్రి, డిసెంబరు 30, ప్రభాతవార్త

జేసీ సోదరుల వ్యక్తిగత న్యాయవాది, తెదేపా రాష్ట్ర లీగల్‌సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు శనివారం పార్టీ కండువా మార్చడంతో వైకాపాకు కళ్లెం దొరికినట్లైందనే వాదనలు వినిపిస్తున్నాయి. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి న్యాయ సలహాదారుడు, ప్రముఖ న్యాయవాది ఎర్రంశెట్టి శ్రీనివాసులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో శనివారం వైకాపా కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ లాయర్ శ్రీనివాసులు చేరిక తమ పార్టీ బలోపేతానికి మరింతగా సహకరిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక పార్టీ జెండాలను తొలగించాలనే చిన్న అంశాన్ని పట్టుకొని ధర్నాకు దిగిన నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది జేసీ ప్రభాకర్‌రెడ్డి ఒక్కడే అని ఆయన అన్నారు. తాడిపత్రి పట్టణ అభివృద్ధికి దోహదపడేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అమృత్ నిధులు మంజూరైనా..కౌన్సిల్ ఆమోదం తెలపకుండా అభివృద్ధి పనులను అడ్డుకుంటూ మున్సిపల్ చైర్మన్ రోజుకో నాటకానికి తెర తీస్తున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. తమ సొంత నిధులతో పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పట్టణా భివృద్ధికి సహకరించి ప్రజా ప్రయోజనానికి పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. మా పార్టీ జెండాలను తొలగించాలంటూ చిన్న కారణాన్ని అడ్డం పెట్టుకొని వీధుల్లోకి వచ్చి గుడ్డలు చించుకుంటుంటే ఓటమిని జీర్ణించుకోలేక అధికారం కోల్పోయి పిచ్చిపట్టి ప్రవర్తిస్తున్నావనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందని జేసీ ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

జేసీ సోదరులకు మింగుడు పడని లాయర్ పోకడ..!

తమ వద్ద లాయర్‌గా 20 ఏళ్లపాటు ఉండి, తమ ప్రతి కదలికలో న్యాయ సలహాలిస్తూ ఎన్నో కేసుల్లో కీలకంగా మారిన తమ న్యాయ సలహాదారు శ్రీనివాసులు తమ పార్టీని వీడి వైసీపీలో చేరడం జేసీ సోదరులకు మింగుడు పడన విషయమనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభోదానంద కేసులు, బీఎస్-3 వాహనాల కేసులు, ఎమ్మెల్యే తమ ఇంటిలోకి ప్రవేశించిన కేసులు, అనంతరం జరిగిన ఘర్షణ కేసులతో పాటు తమ అనుచరులకు సంబంధించిన పలు కేసుల్లో కీలకంగా మారిన శ్రీనివాసులు ఇలా పార్టీ మారడం జేసీ వర్గాన్ని కలవరపరచనుందనే చర్చ సాగుతోంది.

జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ నిర్వహణ కోసం సన్నద్ధంగా ఉండాలి

-వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం రెండవ దశ నిర్వహణ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా వుండాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురంనగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సివిల్ సప్లయిస్, అంగన్‌వాడీ కేంద్రాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, తదితర అంశాలపై డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఎస్, ఐసిడిఎస్ పిడి, డిఎస్ఒ, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జనవరి 1వతేదీన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం జరుగుతుందన్నారు. 2వతేదీ గ్రామీణ ప్రాంతాల్లో, 3వతేదీ పట్టణ ప్రాంతాలో ్ల కార్యక్రమం మొదలవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం, శు క్రవారం, పట్టణ ప్రాంతాల్లో బుధవారం క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కా ్యంపుల్లో ఎవరికైనా రెఫరెన్స్ అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్వర్ 2 ఆసుపత్రులకు, ప్రభుత్వాసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. క్యాంపులు నిర్వహించేందుకు ముందు మూడు రోజులు ముందుగా క్యాంపుల గురించి తెలపాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఎస్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, తదితరులను ఆదేశించారు. ఇన్‌చార్జ్ అధికారులు ఖచ్చితంగా అంగన్‌వాడి కేంద్రాలను ప్రారంభించి రైస్, పాలు, ఆయిల్, తదితర సా ్టక్‌ను తీసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా ఆహారాన్ని పంపిణీ జరిగేలా చూడాలన్నారు. వచ్చే నెల 5వతేదీన స్టాకును తప్పనిసరిగా తీసుకోవాలని, చిన్నారులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఐఒ యుగంధర్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎస్ఒ శోభారాణి, డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అభివృద్ధి చేశాం కాబట్టే

ధైర్యంగా జనంలోకి వస్తున్నాం

- అంతే ధైర్యంతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి జనంలోకి రాగలరా
- అధికారం ఉంది కాబట్టి ఆయన జనంలో తిరుగుతున్నారు
- అధికారం ఉన్నా లేకున్నా జనంలో ఉండేది పరిటాల సునీత మాత్రమే
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల సునీత వ్యాఖ్యలు

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం కాబట్టే.. ధైర్యంగా గత ఐదేళ్లుగా జనంలో తిరుగుతున్నామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో 5వ రోజు పంగల్‌రోడ్డు, మైనార్టీ కాలనీలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మినీ మేనిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. ప్రతి పథకం యొక్కప్రాధాన్యతను వివరిస్తూ దాని వలన ఎంత లబ్ది జరుగుతుందని తెలియజేశారు. మహిళలు మెచ్చే విధంగా ఈ సారి తెలుగుదేశ ంపార్టీ మేనిఫెస్టో రూపొందించారని ప్రజలకు పరిటాల సునీత తెలియజేశారు. చాలామంది కేసులకు భయపడి ఆ పార్టీలో కొనసాగుతున్నారని లేకుంటే ఈ పాటికి ఆ పార్టీ ఎప్పుడో ఖాళీ అయ్యేదని సునీత అన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం పకడ్బందీగా జరగాలి

- అంబేద్కర్ భవన నిర్మాణానికి అర్థ ఎకరా కేటాయించండి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన సంబంధిత శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎస్‌సిఎస్‌టి అట్రాసిటీ చట్టాలను శ్రీసత్యసాయి జిల్లా నందు పకడ్బందీగా అమలు చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్ నందు మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి. ఎన్.వి.మాధవ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో అబేంద్కర్ భవన నిర్మాణానికి అర్థఎకరా స్థల సేకరణ చేసి భవన నిర్మాణానికి కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేయాలని, తన ఆధ్వర్యంలో ఇందుకు సిఫార్సు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి నెలా ఆయా మండలాల పరిధిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఆయా సమావేశాల తేదీల వివరాల జాబితాను మానిటరింగ్ కమిటీ మెంబర్లకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్‌డిఓలు, తహశీల్దార్‌లపై ఉందన్నారు. భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లెవనెత్తిన అంశాలపై తదుపరిసమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జనవరి రెండవ తేదిన ధర్మవరం ఆర్‌డిఓ ఆధ్వర్యంలో సికెపల్లి మండలంలోని బసంపల్లి గ్రామంలో దళితులకు స్మశాన స్థల సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని, ముదిగుబ్బ మండలంలోని జెకెపల్లి తాండా ప్రజలకు సిసి రోడ్డు నిర్మాణానికిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్క కేసును స్టడీ చేసుకోవాలని, ఇప్పటి వరకు ఎస్‌సి, ఎస్‌టిల 100 కేసులకు సంబంధించి ఎస్‌సి బాధితులకు నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. మలకవేముల ఎస్‌సి, ఎస్‌టి భూ సమస్య లపై త్వరలో సంయుక్త కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని కమిటీ మెంబర్లకు కలెక్టర్ తెలియజేశారు. అనంతరం ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టిలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిని పరిష్కరించేందుకు 24/7 పోలీస్ శాఖ విధులు నిర్వహించడం జరుగుతోందని, పిసిఆర్‌అండ్‌పిఓఎ యాక్ట్ ఖచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో స్మశాన వాటికలు లేని గ్రామాల్లో స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, వంశీకృష్ణ, సురేష్ రెడ్డి, ఎస్‌డిపిఓలు వాసుదేవన్, శ్రీలత, వరప్రసాద్, శ్రీనివాసులు, పెనుకొండ డిఎస్‌పి హుసేన్‌పీరా, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, టిడబ్ల్యూఇ మోహనరావు, ఎస్‌సి, ఎస్‌టి కమిటీ మెంబర్లు వీరనారాయణ, ఆరుద్ర శ్రీనివాసులు, గంగులయ్య, సురేష్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తాండాల్లో మెరుగైన వసతులు కల్పించండి

జిల్లాలోని వివిధ గిరిజన తాండాలలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ బంజారా సేవా సంఘం వచ్చిన వినతులపై సమీక్షా సమావేశంను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రావు తదితరులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన తాండాలలో ఎక్కువగా ఉన్న మండలాలను గుర్తించి తాండా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇను ఆదేశించారు. గిరిజ తాండాలలో విద్యుత్ శాఖ అధికారులను విదు ్యత్ సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, సోమందేపల్లి తాండా ప్రజల భూ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు, డిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సి.రషీద్‌ఖాన్, విద్యుత్ అధికారి మోసెస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో కమ్మూరు నాగరాజు బేటి

- టిడిపి తరపున ఎన్నికల బరిలో దిగేందుకు అవకాశం ఇవ్వాలని వినతి

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా బయల్దేరి మంచి ఓట్లు సాధించిన కమ్మూరి నాగరాజు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుని కలవడం చర్చనీయాంశంగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కమ్మూరు నాగరాజు అనంతపురంజిల్లా నివాసి, వచ్చే ఎన్నికల్లో అనంతపురం జిల్లాలో ఏదో ఒక స్థానంలో గానీ, అనంతపురం లోక్ సభ సీటులో టిడిపి తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని నాగరాజు కుప్పంనియోజకవర్గ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి బయోడేటా సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తలారి మద్దులేటి, ఎస్ఎల్‌

02ATP27_02ATP27.qxd 30-12-2023 PM 10:38 Page 1

కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ కోనంకి వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కమిషనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు స్వచ్ఛంద పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు, సన్మాన సభ శ్రీ వాసవి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, కళ్యాణదుర్గం, రెవెన్యూ డివిజనల్ అధికారిణి రాణి సుస్మిత, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం పణి,రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి కార్యదర్శి బోయ తిప్పేస్వామి, డిఎల్‌డి, ఓ శంకర్ శానిటరీ ఇన్స్పెక్టర్ హరి, కౌన్సిలర్లు గోపాలం, శ్రీనివాసులు, తిరుమల, వెంకటేష్, సుధీర్, రాము, శ్రీకాంత్‌రెడ్డి, బిక్కిహరి, జెర్నలిస్టు లింగప్రసాద్, లక్ష్మన్న సుధాకర్‌రెడ్డి, రాయదుర్గం మున్సిపల్ క మిషనర్ దివాకర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలవద్దకెళ్ళి ఆరోగ్య పరిస్థితులను తెలెసుకొంటున్న సిబ్బంది

బ్రహ్మసముద్రం డిశంబర్ 30 ప్రభాతవార్త,

అరోగ్య పరిస్థితిని ప్రజలవద్దకెళ్ళి తెలుసుకొంటున్న దృశ్యం

మండలంలోని యస్ కొండాపురంలో అరోగ్య సిబ్బంది ప్రజలవద్దకెళ్ళి వారి అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారికి తగిన వైధ్య పరిక్షలు నిర్వహించారు.అనంతరం గ్రామాలలో ఇంటివద్ద పరిశుబ్రంగా వుంచుకోవాలని సూచించారు దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్య పరిశుబ్రంతను ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పండమటికోడిపల్లి క్రికెట్ టీం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 30 ప్రభాతవార్త,

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం దృశ్యం

మండలంకేంద్రంలో క్రిడా ప్రాంగణంలో శనివారం ఎంపిడీఓ అధక్షతన అడుదాం అంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమటి కోడిపల్లి, పోబ్బర్లపల్లి టీంలను క్రికేట్ పోటీలను నిర్వహించగా కోడిపల్లి టీం పొబ్బర్లపల్లి టీంపై గెలుపొందిందని ఎంపిడీఓ దాసానాయక్ తెలిపారు.అనంతరం బ్రహ్మసముద్రం జడ్‌పిహెచ్ పాఠశాలలో డాక్టర్ బిఆర్ అబెద్కర్ గురుకులం విధ్యార్థులకు కేజిబీవి విధ్యార్థులకు కబడీ పోటీలు నిర్వహించగా కేజిబీవి విధ్యార్థినిలకు గెలుపోందారు.

కన్నులపండుగగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 30 ప్రభాతవార్త,

రథోత్సవం దృశ్యం

రథవంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి యువనాయకుడు జితేంద్రగౌడ్

మండల కేంద్రంలో వెలసిన శ్రీఅంజనేయస్వామి రతోత్సవంను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.అంజనేయస్వామి వారికి క్రత్యేక పూజలు చేసిన అనంతరం సాయంత్రం అంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు చేసిన అనంతరం పలు విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించిన అనంతరం స్వామివారిని రతోత్సవంలోవుంచి హామాలు జరిపిన అనంతరం రతోత్సవంలో శ్రీ అంజనేయస్వామిని ప్రజలు దర్శించుకొన్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసిపి యువనాయకుడు జితేంద్రగౌడ్ రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు.

సేవకులను ప్రోత్సహిస్తూ విట్రస్ట్ వారి జాతీయ పురస్కారం...

రాయదుర్గం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:


జాతీయ పురష్కారాలు అందిస్తున్న దృశ్యం..

పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణమంటపం లో నిర్వహించిన జాతీయ స్తాయి పురస్కారానికి అద్భుత స్పందన లబించింది. విట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలలో నిర్వహించిన ఈ జాతీయ పురష్కారాలకు ముఖ్యఅతిథులుగా సబ్‌రిజిస్టర్ శ్రీనివాసులు, డిప్యూటి తహసీల్దార్ సురేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు తదితరులు హాజరైయారు. అనంతరం జాతీయ పురష్కారాలకు ఎంపికైన వారికి మెమాంటోలు అందించారు. ఈ సందర్భంగా విట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ విట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్ర, కర్నాటక, తెలంగాణ ప్రాంతాలలో వివిధ రంగాలలో ఎన్నో విలువైన సేవలందిస్తున్న సేవకులను గుర్తించి మా పురష్కారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీవలన సమాజానికి ఇంకా మరెన్నో సేవలందించాలని ఆశిస్తున్నామన్నారు. మా అహ్వానాన్ని గౌరవిస్తూ విచ్చేసిన పెద్దలకు, ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ విప్రమలై నవనరసింహస్వామికి ప్రత్యేక పూజలు....

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీ విప్రమలై నవనరసింహస్వామి..

మండల పరిధిలోని మల్లాపురం గ్రామ సమీపాన వెలసిన శ్రీ విప్రమలై నరనరసింహస్వామికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు రామూర్తిస్వామిజి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, జలాబిషేకం, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి, తీర్థప్రసాద నైవేద్యం తదితర పూజలు చేపట్టారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా జాతీయ పురస్కారం అందుకున్న శ్రీరామ్ ఫౌండేషన్ అనుష...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

ఉత్తమ సేవా జాతీయ పురస్కారం అందుకుంటున్న పి.అనుష

పట్టణంలోని విట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ పురస్కారానికి శ్రీరామ్ ఫౌండేషన్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ జాతీయ సేవా పురస్కారంను శ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పి. అనుషకు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజ సేవలకోసం మా నాన్న పి.రామక్రిష్ణ నిరంతరం కృషి చేసేవారని, ఆయన మార్గంలో నేను కూడా సమాజానికి సేవలందించాలనే సంకల్పంతో శ్రీరామ్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. కొంతకాలానికె ఈ పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మును ముందు కూడా శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా మరెన్నో బహు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని ఆమె తెలిపారు. తనకు జాతీయ పురస్కారం అందించిన విట్రస్ట్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఇస్కాన్ గోశాలకు గడ్డి అందించిన కటిక ఉదయ్‌కుమార్....

కణేకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

వరి గడ్డిని గోశాలకు పంపుతున్న దృశ్యం....

జిల్లాలో గత ఇస్కాన్ దేవాలయంలో ఉన్న గోశాలకు తన సొంత ఖర్చులతో కణేకల్లు నుండి అనంతపురం గోశాలకు ట్రాక్టర్ వరిగడ్డిని శ్రీలక్ష్మి వెంకటేశ్వర క్రాకర్స్ యజమాని కటిక ఉదయ్‌కుమార్ శుక్రవారం పంపించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ కణేకల్లు మండలం అంటేనే వరి పండించడంలో ఆగ్రస్థానంలో ఉందని జిల్లాలో కూడేరు గోశాలయితేనేమి, కసాపురం గోశాలయితేనేమి, కణేకల్లు అయ్యప్పస్వామి దేవాలయం గోశాలయితేనేమి ఇతర గోశాలలో గోవులకు గడ్డి లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇస్కాన్ టెంపుల్ వారు ఆడగడంతో సొంత ఖర్చులతో టెంపుల్‌కి తరలించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్న గోశాలలకు గడ్డి అందించేలా ఆ దేవుడు ఆవకాశం ఇవ్వాలన్నారు. గోమాతలను పూజించడం వలన అంతా మంచే జరుగుతుందన్నారు. కణేకల్లులో ఉండే రైతులైతేనేమి గోశాలకు గడ్డి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల్యం మాబు, మారెప్ప, రాజేష్, రుద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమటి సభ్యులుగా బంగి శివ ఎన్నిక...

రాయదుర్గం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడిగా ఎన్నికైన బండి శివ

అనంతపురం ఉత్తర ప్రాంత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా ఉన్న పట్టణానికి చెందిన బంగి శివను ఈ నెల 27,28,29వ తేదీలలో కాకినాడ పట్టణంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ 24వ రాష్ట్ర మహాసభల్లో నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ ఆల్ఇండియా అధ్యక్షులు విపి సాను, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్న, అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓతురు పరమేష్‌ల ఆధ్వర్యంలో బంగి శివను రాష్ట్ర కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నాట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంగి శివ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర కమిటి సభ్యుడి స్థాయి వరకు ఎదిగేందుకు సహకరించినటువంటి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వానికి, రాయదుర్గం పట్టణ సిపిఎం పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేశారు. కరువు జిల్లా విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను ప్రభుత్వమే భరించాలనని, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వాలు కలిసి నాలుగు సంవత్సరాల హాసర్స్ డిగ్రీని ప్రవేశపెట్టి పేద మధ్యతరగతి విద్యార్థుల చదువును దూరం చేయాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నారని, పీజి చదువుతున్న విద్యార్థులకు 77జిఓ ద్వారా ప్రవైట్ కళాశాలలో చదువుతున్న పిజి విద్యారఉథులకు రియంబర్స్మంట్ రద్దు అవుతోందని, కావున దీనిని వెంటనే ఉపసంహరించుకునేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామన్నారు. పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలు, కళాశాలలు అనుసరిస్తున్నటువంటి విద్యా విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలను కొనసాగిస్తామని, రాయదుర్గం ప్రాంతంలో రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేయడానికి, ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం కోసం, విద్యార్థి విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం అన్ని విధాలుగా రాజీలేని పోరాటాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగిస్తామన్నారు.

కబడ్డీ పోటీలు హోరాహోరీ

కబడ్డీ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

బెలుగుప్ప, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం ఆడుదాం ఆంధ్ర పోటీలలో భాగంగా కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో నెగ్గిన వారిని నియోజకవర్గ స్థాయికి ఆడిస్తామని కాలవపల్లి పిడి చంద్రశేఖర్, కెజిబివి పిడి సంధ్య పాల్గొన్న వారికి తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి బెలుగుప్ప సర్పంచు గాందేయ నాయక్ ఆధ్వర్యంలో జరిగాయి. మరల రెండో తారీఖు బ్యాడ్మింటన్ సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో నిర్వహిస్తామని, జిల్లా పరిషత్ డ్రిల్ టీచర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేక అధికారి నాగరత్న బాయ్, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైకో జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారు

- ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

ఒక్క ఛాన్స్ అంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, సైకో జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కే శాడని కళ్యాణదు ర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర్‌నాయుడు అన్నారు. వనివారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నాలుగున్న రేళ్ల వైసీపీ పాలనలో 100 శాతం హామీలు నెరవేరుస్తామని, ప్రజలను నమ్మించి చివరికి ప్రజలనే నట్టేట ముంచేసిన ఘనత సైకో జగన్‌రెడ్డికే తగ్గిందని ఎద్దేవా చేశారు. కేవలం ఆ హామీల్లో 15 శాతం మాత్రమే నెరవేర్చారే కానీ, మిగిలిన 85 శాతం నెరవేర్చకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసగించారని వాపోయారు. వైసీపీ పాలన అంతా దౌర్జన్యాలు దోపిడిలు అక్రమాలు అవినీతి కనిపిస్తున్నాయే కానీ, అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని అన్నారు. చివరికి ఆపార్టీ సొంత ఎమ్మెల్యేలే వైసీపీ పార్టీని నమ్మలేని పరిస్థితికి వచ్చారంటే పార్టీ ఏ స్థాయికి దిగజారిందో మనందరికీ తెలుసన్నారు.

కరోనాపై భయం వద్దు అప్రమత్తంగా ఉండండి

- డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), డిసెంబర్ 30, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

కరోనా వైరస్ అనేది ఒక అంటు వ్యాధని కరోనాపై భయపడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలని శ్రీసత్యసాయి జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ, కరోనా వైరస్ అనేది ఒక అంటు వ్యాధని, ఇది శ్వాసకోశ సంక్రమణకు కారణమౌతుందని, ఇది సార్స్ కో విడ్-2 వైరస్‌ద్వారా వ్యాప్తి చెందుతోందని, కరోనా వ్యాప్తిని నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మాస్కు ధరించడం, కరోనా వా ్యప్తిని నివారించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటన్నారు. సామాజిక దూరం పాటించాలని, సామాజిక దూరమనేది ఇతరుల నుండి కనీసం 6 అడుగుల దూరంలో ఉండడం శ్రేయస్కరమన్నారు. అంతేకాకుండా తరచుగా చేతులను కడుక్కోవడం, కరోనా వైరస్‌ను నివారించడంలో ఒక ముఖ్యమైన దశ అని, కనీసం 20 సెకండ్ల పాటు చేతులను కడుక్కోవాలని, సబ్బు మరియు నీరు అందుబాటులో లేకపోతే 70 శాతం ఆల్కాహాల్ కలిగిన శానిటైజర్లను ఉపయోగించాలన్నారు. తుమ్ము వచ్చినప్పుడు ముక్కు తుడుచుకోవడానికి టిష్యూపేపర్లను ఉపయోగించాలని, జిల్లాలో ఇప్పటి వరకు 5 కేసులు నమోదు కాగా, అందులో 1 మరణానికి చెందిందని, అప్రమత్తంగా ఉండాలని మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. జలుబు, దగ్గు, లేదా శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, ఆయన తెలియజేశారు. కరోనాను నివారించడానికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి వివరిస్తూ పరిసర ప్రాంతాలను ఇంటిని తరచుగా శుభ్రం చేసుకోవాలని, ముఖ్యంగా మీరు తాకే ప్రదేశాలను శుభ్రం చేయడం, వాటిలో డొర్ హ్యాండిల్స్, టాయిలెట్ సీట్లు, టచ్ స్క్రీన్‌లు ఉన్నాయని, వాటిని అప్రమత్తంగా వాడాలని లక్షణాలు తెలిసిన వెంటనే పారసిటమోల్, సిట్రిజిన్, విటమిన్-సి మాత్రలను ఉపయోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

ప్రతిభను వెలికితీయడానికే 'ఆడుదాం ఆంధ్ర క్రీడాలు'

బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త

క్రికెట్ కిట్‌లను పంపిణీ చేస్తున్న డిఎస్‌డిఓ ఉదయ్‌భాస్కర్, ప్రజా ప్రతినిధులు దృశ్యం

గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికే 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు బుక్కపట్నం మండల ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం ఆడుదాం ఆంధ్రలో భాగంగా బుక్కపట్నం సచివాలయం-3నందు క్రీడా పోటీలను డిఎస్‌డిఓ ఉదయ్ భాస్కర్ క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీల యందు బుచ్చయ్యగారిపల్లి, నారశింపల్లి, గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని డిఎస్‌డిఓ తెలియజేశారు. వైఎస్ఆర్‌సిపినాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి ఇంత పెద్ద ఎత్తున మన రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో బుచ్చయ్యగారిపల్లి సర్పంచ్ కేశవ, ఈవోఆర్‌డి ఇంద్రబాల, అలాగే మండల కో ఆర్డినేటర్ పి.డి. బి.నాగరాజు, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్, పిడిలు రామకృష్ణ, ఉషా, నవత బుక్కపట్నం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, విఆర్‌ఓ లక్ష్మినారాయణ రెడ్డి, గ్రామ వాలంటీర్లు హరీ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

కొత్తచెరువు, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు దృశ్యం

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నందు జరిగిన రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో స్పెషల్ థీమ్ పోస్టర్ ప్రెజెంటేషన్ నందు ధనాపురంకు చెందిన జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎల్.మంజుల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందింది. అదే విధంగా జనరల్ థీమ్ పోస్టర్ ప్రెజెంటేషన్‌లోచాలుకూరు జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రశాంత్‌కు 5 వ స్థానం లభించింది. రాష్ట్ర స్థాయిలో రన్నర్‌కు 3 వేల నగదు బహుమతి ప్రశంసా పత్రం అందించడం జరిగిందని, 5వ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.1000లు, ప్రశంసా పత్రం, మెమొంటోలను రాష్ట్ర సెక్రెటరియేట్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా వీటిని అందించారు. ప్రతిభ కనబరిన విద్యార్థులతో పాటు వారి గైడ్ టీచర్లుగా వ్యవహరించి శైలజ, సుకన్యలను డిఇఓ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు ఆర్.మనోహర్, శ్రీనివాస్ నాయక్, జిల్లా కౌన్సిల్ కో ఆర్డినేటర్ ఎస్.వెంకటస్వామి, జిల్లా కౌశల్ కో ఆర్డినేటర్ సి.వెంకటరంగయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

-వైసిపి సమన్వయకర్త దీపిక

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

దీపికను సత్కరిస్తున్న మధుమతి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. శనివారం ఆమె హిందూపురం రూరల్ చౌలూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని జగన్ పాలనలో సామాన్య ప్రజలకు ఎంతో ఆర్థిక భరోసా లభించిందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వంలో కులమత ప్రాంత రాజకీయ బేదాలు లేకుండా అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్ యక్రమంలో వైసిపి నాయకురాలు మధుమతిరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తిగత సహాయకులు చంద్రహాస్, మండల వైసిపి కన్వీనర్ రాము, ఎంపిపి రత్నమ్మ, సర్పంచు సంజప్ప, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో అల్లర్లు చేస్తే చర్యలు

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల్లో తాగి అల్లర్లు చేస్తే చర్యలు తీసుకుంటామని హిందూపురం డిఎస్‌పి కంజాక్షన్ హెచ్చరించారు. ఆదివారం డిసెంబర్ 31వతేదీ నూతన సంవత్సరం వేడుకల పేరుతో రాత్రి 10గంటల తరువాత రోడ్లపై గుంపులుగా ఉండడం రోడ్లపై కేక్ కటింగ్ చేయడం, బైకు రేసింగ్‌లు చేయడం, మద్యం సేవించి అల్లర్లు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబర్ 31వతేదీ పోలీసుల గస్తీ ఉంటుందని డిఎస్‌పి హెచ్చరించారు. వేడుకలు జరుపుకోవాల్సిన వారు ఇళ్లల్లో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

కౌన్సిల్ సమావేశం ముట్టడికి కార్మికుల యత్నం

-అడ్డుకున్న పోలీసులు - తోపులాట

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కౌన్సిల్‌హాల్ వద్ద బైటాయించిన కార్మికులు

హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ముట్ట డించేందుకు శనివారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు యత్నిం చారు. కార్మికులు గత కొన్ని రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరిం చాలని కోరుతూ నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం హిందూపురం మున్సిపల్ కార్యాల యంలో కౌన్సిల్ సమా వేశం జరుగుతుండగా కౌన్సిల్ సమావేశంలో సమస్యలను చర్చించాలని కౌన్సిల్‌హాల్‌లోకి కార్మికు లు వచ్చేందుకు ప్రయత్నించారు. కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. తోపులాటలో నాగరత్నమ్మ అనే కార్మికురాలికి అదే విధంగా హిందూపురం ఒకటవ పట్టణ ఎస్ఐ హారుణ్‌బాషకు స్వల్ప గాయాలయ్యాయి. తోపులాట అనంతరం కార్మికులు మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు.

కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

విద్యార్థులతో డాక్టర్ కేశవులు

పట్టణంలోని ముక్కడి పేటలో వున్న వేణు విద్యా విహార పాఠశాలలో చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ కేశవులు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 10వ సంకల్ప సంపూర్ణ స్వస్థ కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యులు సమైక్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, హేమలతలు డాక్టర్ కేశవులును సన్మానించారు.

డిఇఓ చేతులమీదుగా ఎ

చంద్రబాబు దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలు

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మున్సిపల్ క ఆర్మికుల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకు వస్తామని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు, కలెక్టరేట్ ఎదురుగా నిరసనలు చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల న్నారు. రాష్ట్రంలో ఒకవైపు అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, తమ సమస్యలు పరిష్కరించాలని పది రోజులుగా నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని హితవు పలికారు. కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేస్తామని, సిపిఎస్ రద్దు, మద్య పాన నిషేధం వంటి హామీలను తుంగలో తొక్కారని, గతంలో నిరసన తెలియజేస్తే రెండు మూడు రోజుల్లో సమస్యలు పురిష్కరి ంచే వారిని, ప్రస్తుతం మంత్రులు ముఖ్య మంత్రి ఏవి పట్టించు కోకుండా పాలన గాలికి వదిలేశారన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పని చేసిన నాకు మున్సిపల్ సిబ్బంది సమస్యలు ఇబ్బందులు తెలుసునని మీ సమస్యలన్నింటినీ తెదేపా అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోతులలక్ష్మినరసింహులు, సైపుద్దీన్, జేఎం బాషా, మార్కెట్ మహేష్, చెరుకు తోట పవన్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ఉత్తమ యువ కళాకారిణి బహుమతి సాధించిన ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థిని

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీసాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎం.అనూష, బిటెక్ సెకండ్ ఇయర్ (సిఎ) గుంటూరులో జరిగిన 22వ నంది నాటకోత్సవములలో ఉత్తమ యువ కళాకారిణి బహుమతి సాధజంచిందని డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కె.దేవకీ మణి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, విశ్వవిద్యాలయాల విభాగంలో ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థులు ప్రదర్శించిన ఇంకెన్నాళ్లు అనే నాటికకుగాను అనూష ఉత్తమ యువ కళాకారిణి విభాగంలో ప్రథమ బహుమతి సాధించడంతోపాటు రూ.12,500 ప్రోత్సాహక బహు మతి, బంగారు నందిని, ప్రశంసాపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ సినిమా టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళీ చేతుల మీదుగా అందుకొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలకు రూ.25 వేలు ప్రోత్సాహక బహుమతితోపాటు, విద్యార్థులకు మొమెంటో, ప్రశంసాపత్రాన్ని బహుకరించారు. ఈ నాటికకు వి.రమా దేవి, హిందీ లెక్చరర్ అధ్యక్షురాలి, ఆముదాల సుబ్రహ్మణ్యం, రచయిత, దర్శకులుగాను, గిరిష్, సహాయ దర్శకులుగా వ్యవహరించారు. కార్యక్రమానికి శెట్టింగ్, లైటింగ్‌కు అంజి, చమన్‌బాషా సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను డిగ్రీ కళాశాల సెక్రెటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ, జిసి సభ్యులు ఎ.ఎరిస్వామి, డా.ఎం.రవీంద్ర అభినందించారు.

పోసాని కృష్ణమురళీ చేతులు మీదు గా ప్రోత్సాహక బహుమతిని అందిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించండి

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం అంగణ్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్న ఇంత వరకు ప్రభుత్వం స్పందించకపోవడాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబుతోనే అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు సత్వర న్యాయం జరుగుతుందని, ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. రానున్న సాధారణ ఎన్నికల్లో వైకాపాను తరిమి కొడదామని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శాలిని, మాజీ మండల కన్వీనర్ చిదంబర దొర, పెరవలి చిదానంద నాయుడు, సి.వెంకటేష్, జిసి. బాబు, సీపీఎం నాయకుడు భాస్కర్, ఆకులేడు రహంతుల్లా, బోయ సత్యనారాయణ, శంకర్, బోయ అక్బర్, పెద్దమట్ల గొంది అనిల్, శివపురం ఎరిస్వామి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న బండారు శ్రావణిశ్రీ

రాష్ట్రంలో ఎక్కడ చూసినా అసంతృప్తి జ్వాలలు

- బావ స్వేచ్ఛను, ప్రజా స్వామ్యాన్ని హరిస్తున్న వైసీపీ ప్రభుత్వం - బిసి ఎంపికి మీరు ఇచ్చే గౌరవం ఇదేనా

అనంతపురం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

చంద్రబాబు వయస్సు మీద, పవన్‌కళ్యాన్ హెయిర్ స్టైల్‌పైన విమర్శలకే బీసి సాధికారత బస్సు యాత్ర మీడియా సమావేశంలో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి రాష్ట్రంలో ఎక్కడ చూసినా సంతృప్తి జ్వాలలు, బావస్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని వైసిపి ప్రభుత్వం హరిస్తోందని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నగరంలో వైసీపీ ప్రభుత్వ బిసి సాధికార బస్సు యాత్ర ద్వాక్రా మహిళలను, ఇతరులను నిర్బంధించి, ఒక భగీరథ ప్రయత్నం చేశారని, బిసి సాధికారతను, సామర్థ్యాన్ని నిర్వహకులు పాటించరా లేదా అని ఆత్మ విమర్శ చేసుకోవాలని, ఒక బిసి ఎంపికి వేదిక మీద మీరిచ్చే గౌరవం ఇదేనా అని విమర్శించారు. మీ ప్రభుత్వ విధానాలు సంక్షేమం గురించి, ఏమి చేసిందో చెప్పకుండా, మాజీ మంత్రి పేర్ని నాని చంద్ర బాబు వయసు గురించి పవన్ కళ్యాణ్ హెయిర్ స్టైల్ గురించి విమర్శించడమే సరి పోయిందన్నారు. కేవలం వెంకట్రా మిరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడానికి మీరు వచ్చినట్లుగా తెలుస్తోందన్నారు. నాలు గున్నర సంవత్సరాల మీ పాలనలో ప్రజ లకు చేసిందేమీ లేదని, రాష్ట్రవా వ్యాప్తంగా అంగన్ వాడీల నిరసనలు ఒకవైపు, మరోవైపు మున్సిపల్ కార్మికుల సమ్మె సర్వ, శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసనలు ధర్నాలు చేస్తున్నా పట్టించు కోకుండా బయస్సు యాత్రలు చేస్తే ఏం ఉపయోగం ఉండదన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు కొత్త సంవత్సర వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో కొత్త సంవత్సరపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణా కర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. లావణ్య రామ్ పాల్గొనడం జరిగింది. ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పిల్లలందరితో తమ డైరీలో రిసొల్యూషన రాయించి, విద్యార్థులలో ఉన్న చెడు అలవాట్లు తొలగి నూతన సంవత్సరంలో నూతనంగా ఉంచాలని చెప్పడం జరిగింది. చివరగా విద్యార్థిని- విద్యార్థులందరూ కేక్ కటింగ్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా విద్యార్థులకు కేక్, స్వీట్స్ పంచి పెట్టి ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

కొత్త సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

నూతన సంవత్సర వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎటిపి-7 బ్రాంచ్‌లో ప్రిన్సిపాల్ పర్వీన్ అధ్యక్షతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలు జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి వచ్చారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు, అధ్యాపకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. వారిని ఉత్తేజపరుస్తూ ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమలో ఉన్న చెడుని వదిలి తోటి వారితో మంచిగా ఉండాలని కోరుకున్నాడు. అలాగే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను నిర్దేశించ ుకుని వాటి సాధన కోసం కృషి చేసి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్ ప్రైమరీ ఇన్‌చార్జ్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కోమలి పాఠశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నూతన సంవత్సరం వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ చైతన్య స్కూల్ ఎటిపి-10లో స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక రుద్రంపేట బైపాస్‌లోని శ్రీ చైతన్య పాఠవాల ఎటిపి-10 బ్రాంచ్‌లో స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని ప్రజ్వలన చేసి వారు మాట్లాడుతూ.. పిల్లలు ప్రతి ఒక్కరూ చదువులతోపాటు ఆటలలో కూడా దృష్టి సారించాలని ప్రతిరోజూ వ్యాయామం క్రమం తప్పకుండా చేయడం వలన దేహదారుఢ్యాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జ్ సరిత, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ అమరావతి, జోనల్ పిఈటి ఇన్‌చార్జ్ విజయకృష్ణ, పిఈటి శివప్ర సాద్, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, డాన్స్ మాస్టర్ విష్ణు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

నారాలోకేష్‌ను కలిసిన ఎంఎస్.రాజు

శింగనమల, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌ను శనివారం ఉండవల్లిలో ని ఆయన నివాసంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్. రాజు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



నారా లోకేష్‌కు పూల బొకేను అందిస్తున్న ఎంఎస్ రాజు

అనంత విభిన్న ప్రతిభావంతులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి - సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాదరావు

పతకాలను సాధించిన క్రీడాకారులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన వి భిన్న ప్రతిభావంతులు ప్యారా ఒలంపిక్స్ లో అంతర్జాతీయ స్థాయి పథకాలను సాధించాలని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త జూలి కుంట వరప్రసాద్‌రావు ఆకాంక్షిం చారు. ఇటీవల విశాఖ పట్నంలో జరిగిన ఆరవ సీనియర్ పారా ఒలంపిక్స్ క్రీడల్లో మన జిల్లాకు చెందిన పలువురు విభిన్న ప్రతిభ అంత క్రీడాకారులు పాల్గొని పథకాలను సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అశోక్‌నగర్ లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు పథకాలను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులు మామూలు మనుషులకు ఏ మాత్రం తీసిపోరని వారు ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి బహుమతి దక్కించుకున్న గాజుల నాగభూషణం

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాజుల నాగభూషణం వ్యాస రచన పోటీల్లో రాష్ట్రస్థాయి బహుమతి దక్కించుకున్నారు. ఈ మేరకు భీమవరానికి చెందిన డాక్టర్ ఉమర్ ఆలీషాసాహితీ సమితి నిర్వా హకులు మురళీకృష్ణ శనివారం వివరాలు అందచేశారు. కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆరవ పీఠాధిపతులు బ్రహర్షి డాక్టర్ ఉమర్‌ఆలీషా 79వ వర్ధంతి సందర్భంగా ఉమర్‌ఆలీషా సద్గురువులు రచించిన స్వర్గమాత కావ్యంపై పోటీలు నిర్వహించిన విషయం విదితమే, ఇందులో అనంత వాసి గాజుల నాగభూషణం తృతీయస్థానంలో నిలిచారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి వచ్చే నెల 23వతేదీన భీమవరంలో త్యాగరాజ భవన్‌లో జరిగే పురస్కార ప్రధానోత్సవంలో ఆత్మీయ అతిథులుగా విచ్చేఇన సాహితీవేత్తలు, పీఠాధిపతుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకోనున్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి అధ్యక్షులు పండిట్ రియాజుద్దీన్, డాక్టర్ పతికి రమేష్‌నారాయణ, తోట నాగరాజు, తదితరులు నాగభూషణంను ఆ సంస్థ కార్యాలయంలో అభినందించారు.

షేక్ రియాజుద్దీన్‌తో బహుమతి గ్రహీత గాజుల నాగభూషణం

చంద్రబాబును ముఖ్యమంత్రి కావటం ద్వారనే ప్రజాస్వామ్య వ్యవస్థలకు ఊపిరి

- రామరాజుపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావటం ద్వారనే రాష్ట్రం లోని ప్రజాస్వామ్య వ్యవస్థలు ఊపిరి పోసుకుంటాయని గుంతకల్లు తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేనపార్టీల గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తూ ప్రజలతో మమేకం అవుతున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ శనివా రం సాయంత్రం యువనేతలు ధర్మతేజ్‌గౌడ్, అనీల్‌గౌడ్, రామ్‌తేజ్‌గౌడ్, జనసేనపార్టీ శ్రేణులతో కలిసి మండల పరిదిలోని రామరా జుపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని టిడిపి, జనసేనపార్టీ జట్టును గెలిపి ంచాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లా డుతూ రాష్ట్రంలో నీచ రాజకీయాలకు పాల్పడుతూ అరాచకాలను సృష్టిస్తన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజా స్వామ్య వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ద్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేయటం ద్వార రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన జగన్మోహ న్‌రెడ్డి పేరుతో షరతులతో కేవలం కొందరికే పథకాలను అందిస్తుండటం ధుర్మార్గం అన్నారు. చంద్రబాబునాయుడు హాయంలో తీసుకొచ్చిన అనేక కంపెనీలు ఇరత రాష్ట్రాలకు తరలివెళ్ళేలా చేశాడని ఫలిత ంగా ఉపాది అవకా శాలు లేక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని తెలియజేస్తూ జాబ్ క్యాలెండర్, డిఎస్సీ నోటిపికేషన్ విడుద చేయకుండా నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేశాడన్నారు. ఇక్కడ టిడిపి హాయంలో అందించిన ఒంటరి మహి ళ పెన్షన్‌ను తొలగించారని అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ మంజూరు చేయలేదని, సిసి రోడ్డు కొంతమేర వేసి చేతులు దులుపుకున్నారని మహిళలు జితేంద్రగౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఆయన చంద్రబాబునాయుడు ద్వా రనే అభివృద్ధి సాద్యం అని అందువల్ల టిడిపిని గెలిపించి అభివృ ద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువ నాయకుడు ధర్మతేజ్‌గౌడ్ మాట్లాడుతూ నియంతృత్వ పోకడలను అవలంభిస్తున్న పాలకు లు రాష్ట్రాన్ని అందకారంలోకి నెడుతుండటంతో ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు. భవిష్యత్తు టిడిపి, జనసేనపార్టీదే అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గ్రామంలోని ముత్యాలమ్మ, ముత్యాలయ్య దేవాలయంలో టిడిపి, జనసేనపార్టీ శ్రేణులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ అద్యక్షులు ధనుంజయ, నాయకులు వేణుగోపాల్, సుధాకర్, లక్ష్మన్న, లాలుస్వామి, జమీర్, సిద్దు, ఖాజా, సూర్యనారాయణ, షేక్షావలి, భాస్కర్‌గౌడ్, రాము, సురేష్, టిడిపి నాయకులు గుమ్మనూరు వెంకటేష్, తలారి మస్తా నయ్య, రాయల్ రామయ్య, శ్రీనివాసయాదవ్, పాత్యం నారాయణస్వామి, జింకల రామకృష్ణ, రాజేష్‌నాయక్, పల్లె శ్రీనివాసులు, ఎం.హెచ్.లక్ష్మి నారాయ ణరె డ్డి, హమాలీ గోపాల్, కరూరు శివశంకర్, వడ్డే ఆనంద్, లక్ష్మిదేవి, అంజలి, సుధర్శన్, రాయల్ రావయ్య,జయరామిరెడ్డి, నాగిరెడ్డి, ముత్యాలు రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్.

టిడిపి ఫథకాలను వివరిస్తున్న యువనాయకులు ధర్మతేజ్‌గౌడ్.

అంగన్వాడి అక్రమ అరెస్టులను ఖండించండి - వి.రాంభూపాల్,సిపిఎం కార్యదర్శి

అనంతపురం క్లాక్‌టవర్,డిసెంబర్ 30,ప్రభాతవార్త: 19 రోజులుగా సమ్మెచేస్తున్న అంగన్వాడిలు తమ సమస్యలను చెప్పుకోవడానికి జిల్లా మంత్రి ఇంటి దగ్గరకు వెల్లకుండా పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిచాలని జిల్లా ప్రజలను సిపిఎం జిల్లా కమిటీ కోరింది.అనంతపురం నాలుగవ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన అంగన్వాడీలను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తానన్న ముఖ్యమంత్రి మాటను అమలు చేయాలని అడగడం నురమా?అని ప్రశ్నించారు. కళ్యాణదుర్గం వెళ్లి మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు తమ సమస్యలు చెప్పుకొవడానికి బయలుదేరిన అంగన్వాడీలను ఎక్కడికక్కడ బస్సులు అపి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం ఏ ప్రజాస్వామ్యమన్నారు.లక్షమందికి పైగా అంగన్వాడీలు 19 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెచేస్తుంటే పరిష్కరిం చకుండా అరెస్టు చేయడం దారుణం. పరిష్కారిం చాల్సిన ప్రభుత్వం చర్చల పేరు తో సమ్మెను విచ్ఛిన్నం చేయ డానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం వేతనం,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజుటీ అమలు చేయాలని అంగన్వాడీలు అడుగుతుంటే సంక్రాంతి తరువాత మాట్లాడ దామని మంత్రులు చెప్పడం అంగన్వాడీలను అవమానించడమే. ఇప్పటికైనా అంగన్వాడి సంఘాల నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అరెస్టులు,నిర్బంధాల ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తే అది ప్రభుత్వ పతనానికి దారితీస్తు ందని ఆయన హెచ్చరించారు.4వ పోలీస్ స్టేషన్‌కు నగర కార్యదర్శి రామిరెడ్డి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి,సిపిఎం నగర నాయకులు లతీఫ్, సురేష్, ఆజామ్, రామంజ నమ్మ,ఫకృద్దిన్ వెళ్లి అంగన్వాడిలకు మద్దతు తెలిపారు.

అంగన్వాడి కార్యకర్తలను పరామర్శిస్తున్న దృశ్యం

ఏపిఎల్ అండర్-16 బాలికల ఎస్ఎస్‌బిఎన్,రాప్తాడు జట్లు ఫైనల్స్‌కు చేరాయి

- కె.మధు ఆచారి,ఏడిసిఏ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్,డిసెంబర్ 30,ప్రభాతవార్త: అనంతపురం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఏడిసిఏ ఏపిఎల్ అండర్-16 బాలికల ఎస్ఎస్‌బిఎన్, రాప్తాడు జట్లు ఫైనల్‌కు చేరాయి.సెమిఫైనల్-1 బి గ్రౌండ్ నందు బిఎంసి గుంతకల్ వర్సెస్ ఎస్ఎస్‌బిఎన్ అనంతపురం టాస్ గెలచి ఎస్ఎస్‌బిఎన్ జట్లు బ్యాటింగ్ ఎంచుకుంది.25 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 177 పరుగులు చేశారు.హిమకర్షిణి 75 బంతుల్లో 8 పోర్లుతో 79,చక్రిక 23, కె.మధనిక 24 పరుగులు సాధించారు.గుంతకల్లు బౌలర్లు అంజుమ్,భువనేశ్వరి తల ఒక వికెట్ తీసుకున్నారు.గుంతకల్లు 25 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 117 పరుగులు చేశారు.బి.అమూల్య 67 పరుగులు సాధించింది.బౌలర్ కె.గౌతమి 3,చక్రిక, ఛాయశ్రీ తలా ఒక వికెట్ తీసుకున్నారు.ఎస్ఎస్‌బిఎన్ జట్లు 60 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించింది.మి.గ్రౌండ్‌లో కదిరి వర్సెస్ రాప్తాడు(ఎఎస్‌వి) మద్య మ్యాచ్ జరిగింది.రాప్తాడు(ఎఎస్‌వి) టాస్ గెలచి బ్యాటింగ్ ఎంచుకుంది. రాప్తాడు(ఎఎస్‌వి) 25 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేశారు.బి.నేహా 70 బం తుల్లో 61,ఈ.పూర్ణ చంద్రిక 26,ఎం.ధర మోహన్ 18,ఎ.హన్సి రెడ్డి 14 పరుగులు చేశారు. బౌలర్లు వింధ్య భారతి,మేఘన తలా ఒక వికెట్ తీసుకున్నారు.కదిరి 25 ఓవర్లలో 7 వికెట్లు నష్టనికి 90 పరుగులు చేశారు.నిహారిక 20,శారద 13 పరుగులు చేశారు.ఓవర్‌లో రెండు రనౌట్‌లు మొదట్లో టర్న్ అయ్యా యి.బౌలర్లు ఎ.మాన్విత 2 వికెట్లు,హాన్సి రెడ్డి,రిషిత తలా ఒక వికెట్ తీసుకు న్నారు.రాప్తాడు(ఎఎస్‌వి) 53 పరుగుల తేడాతో గులచి ఫైనల్స్‌కు చేరింది. అంపైర్లు జి.అక్కులప్ప,మహేష్ నాయుడు మరియు స్కోరర్ రాఫు వేంద్ర.ఫైనల్ మ్యాచ్ రాప్తాడు వర్సెస్ ఎస్ఎస్‌బిఎన్ మధ్య నేడు ఉదయం 9 గంటలకు బి గ్రౌండ్ నందు జరుగును.బాలుర ఫైనల్స్ మ్యాచ్ ప్రధాన మైదానంలో నార్పల వర్సెస్ రాప్తాడు (ఎఎస్‌వి) జట్లుకు జరుగును.

టాస్ వేస్తున్న దృశ్యం

హిమవర్షిని

సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద 11వ రోజుకు చేరిన సమ్మె

- సమగ్రశిక్ష ఉద్యోగులు శర గోపం పెట్టుకుని నిరసన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

సమగ్రశిక్ష ఉద్యోగులు జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ నెత్తి మీద శరగోపం పెట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ శరగోపం పెట్టిందని తెలియజేశారు. శనివారం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, యూటిఎఫ్ నాయకులు, నార్పల, కుందుర్పి, ఎపిటిఎఫ్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు సాహరి, టిపి రామన్న మద్దతు తెలిపారు.

ఆపస్-2024 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ

04ATP30_04ATP30.qxd 30-12-2023 PM 11:11 Page 1

జగనన్నను ఇంటికి పంపకపోతే రాష్ట్రం అధోగతి పాలు
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగోన్మహన్ రెడ్డిని ఇంటికి పంపకపోతే రాష్ట్రం అధోగతి పాలు అవుతుందని, ఇప్పటికే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అప్పుల పాలు చేశాడని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 730 హామీలు ప్రజలకు ఇచ్చాడని, అయితే ఇందులో 109 మాత్రమే అలము చేశాడని, మిగిలిన 85 శాంత హామీలు అమలు చేయలేదన్నారు. అయితే 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మేనని,మ్యానిఫెస్టో తనకు భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని చెప్పిన జగన్ అందులో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. అంగన్‌వా డీలకు తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానని నీతులు పిలికిన జగన్ నేడు అంగన్‌వాడీలు రోడ్డు ఎక్కిన పరిస్థితిని ఏమంటారని ప్రశ్నించారు. అలాగే మున్సిపల్ కార్మికులకు తాను అధికారంలోకి వచ్చిన 6 నెలలోపే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడని, నాలుగున్నత సంవత్సరాలు అయినా తమ సమస్యలు పట్టించు కోలేదని కార్మికులు సమ్మె బాటపట్టారన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో ఈ సమ్మెవల్ల ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరు కుపోయి పారిశుద్ధ్యం లోపించిందన్నారు. ప్రపంచ దేశాలలో సైతం సిగ్గుతో తలదించు కునే పరిస్థితి జగన్ తెచ్చారని, ఉద్యోగులు దాచు కున్న పిఎఫ్ నిధులను 12 వేల కోట్లు వేరేపను లకు వాడుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని, ఉద్యోగులకు పిఆర్సి అమలు చేస్తానని చెప్పి ఆ హామీని నెరవేర్చనందున ఉద్యోగులలో కూడా ఆగ్రహం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు పను లు అటకెక్కించారని ధరలతో సామాన్యులు విలవిల్లాడుతున్నారన్నారు. బస్ చార్జీలు, విద్యుత్ చార్జీలు, డీజల్, పెట్రోల్ ధరలు ఆకా శాన్నంటుతున్నాయని, వాటిని నియంత్రించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండని చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు మోసం చేశా రన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, 2024 ఎన్నికలలో టిడిపి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, తగిన సమయంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని జగన్‌ను పల్లె హెచ్చరించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పలు వైసిపి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట

కొత్తచెరువు, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొడపగానిపల్లి, లోచర్ల గ్రామాలకు చెందిన వైసిపి కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పరామర్శి ంచారు. తొలుత కొడపగానిపల్లి గ్రామంలో వైసిపి కార్యకర్త ఈడిగ జగన్మోహన్ ఇటీవల బ్రేయిన్ స్ట్రోక్‌తో మృతి చెం ది న విషయంతెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శని వారం స్థానిక నేతలతో కలసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ మేరకు వారికి ధైర్యం చెప్పి కొంత మేర ఆర్థిక సాయం అందించారు. అనంతరం లోచర్ల గ్రామానికి చెందిన ఈశ్వర్‌రెడ్డి వెన్నెముక శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. అదే గ్రామానికిచెందిన రామిరెడ్డి భార్య అనుసూ యమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్యంపై ఆరా తీసి ఆరోగ్య స్థితిగతులపై ఆరాతీ శారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డిప్పరెడ్డి, సర్పంచ్ అలివేలమ్మ , నరసింహారెడ్డి, కేశాపురం సింగిల్ విండో ప్రసిడెంట్ రఘునాథ్ రెడ్డి, ఎంపిటిసి వరలక్ష్మి, శ్రీనివాసులు, వైస్ ఎంపిపి గంగ రాజు, అశోక్‌రెడ్డి, చౌరెడ్డి,మాజీ సర్పంచ్ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడపగానిపల్లి, లోచర్ల గ్రామాల్లో వైసిపి కార్యకర్తలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

మూడు నెలల్లో వచ్చే తెదేపా ప్రభుత్వంలో మీ సమస్యలను పరిష్కరిస్తాం.. మాజీ మంత్రి కాలవ
మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించిన మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

రాబోవు 2024ఎన్నికల్లో అధికారం చేపడుతున్న తెలుగుదేశం ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల సమస్యలన్ని పరిష్కరిస్తామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. శనివారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ముందు తమ డిమాండ్లను పరిష్కరి ంచాలని గత ఐదు రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికులు కోరని, గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించిన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కూడా ఈ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు.

దాదాపు 50వేల మందికి పైగా మున్సిపల్ కార్మికులు సమ్మెబాటలో పట్టారని, అనేక నగరాల్లోను, పట్టణాల్లో ఈ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారన్నారు. మున్సిపల్‌శాఖ మంత్రి చర్చలు జరిపారంటున్నారుకానీ ఆ చర్చలకు శారంశం ఏముందో కూడా తెల లియని పరిస్థితి నెలకొందన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేత నం, ఉద్యోగులను రెగ్యూలర్ చేయడం, ఇంజనీరింగ్‌లో స్కిల్డ్, సెమీస్కిల్డ్ కార్మికులు, ఉద్యోగు లకు వేతనాలు తగ్గించడం వీట న్నింటి పై స్పష్టమైన హామీలు అందించడంతో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్మికులు చే స్తున్న ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించడానికి ఈ శిబిరానికి వచ్చినట్లు ఆయన ప్రకటించారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్పొరేటర్ సంస్థకు కూడా మద్దతు ప్రకటిం చామని, మీ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ఆయన కోరారు. అలా గే కార్మికులకు తెలుగుదేశం పార్టీ తోడుగా ఉంటుందన్నారు. చంద్ర బాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సమస్యలు పరిష్క రించడానికి మీకు తోడుగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా కన్వీ నర్ పునుపులేటి నాగరాజు, పైతోట సిద్దప్ప, ప్రశాంతి, భారతి, సంపత కుమారి, మున్సిపల్ కార్మికులు తది తరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

మద్యం మత్తులో కానిస్టేబుల్ వీరంగం
- తక్షణం సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ - సంఘటనపై డిఎస్పీ విచారణ

శింగనమల, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని శింగనమల పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న షబ్బీర్ శుక్రవారం రాత్రి మద్యం సేవించి హల్ ఛల్ చేశారు. బాధితుల వివరాల మేరకు మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా భార్య, భర్తలు కార్నర్ ఫెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. రాత్రి సమయంలో వ్యాపారానికి యువకులు వచ్చి కొనుగోలు చేస్తుండగా మద్యం మత్తులో ఉన్న షబ్బీర్ అక్కడకు చేరుకుని వారితో గొడవ పడ్డారు. మద్యలో మహిళ కలగజేసుకుని కొద్ది సేపు ఉంటే షాపు మూసివేస్తామని నచ్చజెప్పి నప్పటికీ ఆయన వినకుండా ఉండటంతో వెంటనే మరొక కానిస్టేబుల్ వచ్చి ఆయనను పోలీస్‌స్టే షన్‌కు తీసుకెళ్తున్నా వినకుండా గొడవకు దిగి మహిళను ఇప్పాను సారం మద్యం మత్తులో బూతులు తిట్టడంతో వారు తీవ్రంగా ఖండించారు. యూనిఫాంలో ఉన్న పోలీసులు, ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన వారు ఇలా మద్యం తాగి పోలీస్‌స్టేషన్‌లోనే రాళ్లు తీసుకుని మహిళపై దాడి చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించడం ఆ వీడియో సోషియల్ మీడియాలో హల్‌ఛల్ చేయడంతో జిల్లా ఎస్పీ అన్బురాజన్ ప్రాథమిక విచారణ ఆధారంగా వెంటనే కానిస్టేబుల్‌ను సస్పెన్షన్ చేయడమే కాకుండా జరిగిన సంఘటనపై డిఎస్పీ స్థాయి అధికారిచే సమగ్ర విచారణకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఉదయం శింగనమల పోలీస్‌స్టేషన్‌కి రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి చేరుకుని కానిస్టేబుల్ షబ్బీర్ ప్రజలపట్ల దురుసుగా వ్యవహరించినట్లు సోషల్ మీడియా, పత్రికల్లో వైరల్ కావడంపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విచారణ జరిపి చర్య లు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్ఐ విజయ్‌భాస్కర్, ఎఎస్ ఐ చిదంబరప్ప తది తరులు పాల్గొ న్నారు.

మహిళతో వాదిస్తున్న కాని స్టేబుల్ షబ్బీర్

సమావేశంలో రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్
-ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవమ్మ ఆకస్మిక మరణంపై సానుభూతి

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డిను రాష్ట్ర ప్రభుత్వ సామాజిక సలహాదారు జూపూడి ప్రభాకర్ పరామర్శి ంచారు. ఎమ్మెల్సీ సతీమణి వై.ఉమాదేవమ్మ ఈనెల 7వ తేదీన అనారోగ్య ంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారం మధ్యాన్నం ఆయన నియోజవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొం డ్లలోగల ఎమ్మెల్సీ స్వగృహానికి చేరుకొని ఎమ్మెల్సీ వై.శివరా మిరెడ్డి, ఆయన తనయుడు, వైసీపీ యువనేత వై.భీమరెడ్డి ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఉమా దేవమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ సందర్భంగా వై.ఉమా దేవమ్మ చిత్రపటంవద్ద నివాళు లర్పించి ఆమె ఆత్మకు భగవంతుడు శాంతి చేరూర్చాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కణేకల్లు మాజీ ఎంపీపీ రాజగో పాల్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు తిమ్మప్ప ఉండగా ఈ కార్యక్రమంలో ఉరవకొండ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ రమణయాదవ్, జరుట్ల రాంపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, వైసీపీ సీనియర్ నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, దుద్దేకుంట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వై.శివరామిరెడ్డిను పరామర్శిస్తున్న జూపూడి ప్రభాకర్

యువనేత వై.భీమరెడ్డిను పరామర్శిస్తున్న జూపూడి ప్రభాకర్

పనివేళల్లో సచివాలయానికి తాళాలు
- అందుబాటులో లేని సిబ్బంది - ఇది కొటిపి గ్రామ సచివాలయం తీరు

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ కొటిపి గ్రామంలోని గ్రామ సచివాలయానికి శనివారం మధ్యాహ్నానికి తాళాలు వేశారు. వివరాల్లోకి వెళితే కొటిపి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామస్తులు తాగునీటి సమస్య కోసం 4 గంటలకు సచివాలయానికి వెళితే అప్పటికే సచివాలయం సిబ్బంది మొత్తం వెళ్లిపోయి సచివాలయానికి తాళాలు వేశారు. పనివేళల్లో సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో తాళం వేసిన సచివాలయాన్ని సదరు గ్రామస్తులు వీడియో ద్వారా చిత్రీకరించారు. దీంతో సచివాలయానికి తాళాలు వేసిన విషయం సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లడంతో అప్రమత్తమైన సిబ్బంది వెనువెంటనే సచివాలయానికి తాళాలు తెరిచి అత్యుత్సాహం ప్రదర్శించారు. గ్రామ స్థాయిలో సుపరిపాలన అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో గ్రామ సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలకు అందుబాటులో లేకపోవడం ప ని వేళల్లో తాళాలు వేసి ఇళ్లకు వెళ్లిపోవ డంతో ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రజా సమస్య లను పరిష్కరిం చేందుకు సచివా లయం సిబ్బంది నిర్లక్ష్యం అడ్డు గా మారి ంది. ఇదే కొటిపి గ్రామానికి చెందిన సచివాల యంలో పంచాయతీ కార్య దర్శి అందుబాటులో వుండరనే విషయం గతంలో కూడా ప్రచారం జరిగింది. అదేవిధంగా ఉదయం కూడా సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా జోరుగా వున్నాయి.

కొటిపి సచివాలయం

మెరుగైన పోలిసింగ్‌తో తగ్గుతున్న నేరాలు
- ముందస్తు సవాళ్ళను అధిగమిస్తాం - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేయడం వల్ల 2023లో నేరాలు గత సంవత్సరంలో పోలిస్తే 33 శాతం తగ్గాయని, పోలీసులు సమిష్టిగా పని చేయడం వల్లనే సాధ్యమైందని, మెరుగైన పోలిసింగ్ తో నేరాలు క్రమంగా తగ్గుదల పట్టాయని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి. ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్‌కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడుతూ, పోలిసింగ్ విధానంలో వినూత్న మార్పుల ద్వారా నేరాలు తగ్గుముఖం పట్టాయని, 2024లో ద్విగుణీకృత ఉత్సాహంతో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. విజిబుల పోలిసింగ్, అసాంఘిక శక్తులపై నిఘా, అవగాహన కార్యక్రమాలు, పిడి యాక్ట్ ప్రయోగం, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపండం, కన్విక్షన్ బేస్డ్ పోలిసింగ్,లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గంజాయిపై కట్టడి వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని, శరీర ఘాత నేరాలలో 2.78 శాతం తగ్గుదల ఉందని, గతీ యేడాది 899 కేసులు నమోదు కాగా, 2023లో 874 కేసులు నమోదుయ్యాయన్నారు. ఆస్థి నేరాల్లో 19.03 శాతంతగ్గుదల ఉందని, ఇందలో గత యేడాది 436 నేరాలు నమోదు కాగా, ఈ యేడాది 353 కేసులు, రాత్రి దొంగతనాలకు సంబంధించి గత యేడాది 115 నమోదు కాగా, ఈ యేడాది 100 కేసులు, సాధారణ దొంగతనాల కేసుల గత యేడాది 292కాగా, ఈ యేడాది 224 అనగా 23.28శాతం తగ్గాయన్నారు. క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా, కోడిపందేలపై ముమ్మరదాడులునిర్వహించామని, 763 కేసులు నమోదుకాగా, 2112 మందిని అరెస్ట్‌చేసి వారి నుండి 66,36,257 రూపాయలుస్వాధీనం చేసుకున్నామనాఱ్ఱ. గంజాయి విక్రయాలపై ముమ్మర దాడులు నిర్వమించి 83 మందిని అరెస్ట్ చేసి 548.17 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. 8 మందిపై పిడి యాక్ట్ ప్రయోగించామని, ఈ యేడాది 493 కేసులు నమోదు చేసి 8894,97 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎసిసి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం క్రింద 85 కేసులు నమోదు చేశామన్నారు. రోడ్డు భద్రపై అవగాహన కల్పించామని, ఈ యేడాది 531 రోడ్డు ప్రమాద కేసులు నమోదు కాగా, అందులో 318 కేసులు ప్రాణాంతకమైనవని, మరో 213 కేసులు సాధారణ ప్రమాదాలుగా నమోదయ్యాయన్నారు. ట్రాఫిక్ చట్టం ప్రకారం 70,668 కేసులు నమోదు చేసి 1,56,26,515 జరిమాన విధించడం జరిగిందని, 191 డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులు నమోదుచేసి అరెస్ట్ చేశామని, కిడ్నాప్ కేసులో 35.48 శాతం తగ్గుదల నమోదైనట్లు తెలిపారు. మహిళపై నేరాలకు సంబంధించి 2022లో 867 కేసులు నమోదు కాగా, 2023లో 520 కేసులు నమోదు అయ్యాయని, 40.02 శాతం తగ్గుదల నమోదైందన్నారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులు 62.5 శాతం, మహిళల కిడ్నాప్‌లు 56.86 శాతం, మహిళపై దౌర్జణ్యం 62.8శాతం తగ్గుదల నమోదయ్యాయన్నారు. ఫోక్సో చట్టం క్రింద 58 కేసులు నమోదు కాగా, 15.94 శాతం తగ్గుదల నమోదైందని, 27 హత్యకేసులు నమోదు కాగా, 43,75 శాతం తగ్గుదల నమోదైందన్నారు. 59 హత్యాయత్నం కేసులు నమోదుతో 6.34 శాతం తగ్గుదల కనిపించిందని, అత్యాచార కేసులో 25.64శాతం తగ్గుదల నమోదైందన్నారు. సింపుల్ హర్ట్ 729 కేసులు, 245 చీటింగ్ కేసులు, 27 సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయన్నారు. 2022లో 664 మిస్సింగ్ కేసులు నమోదుకాగా, 622 మంది ఆచూకి కనుగొని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించామని, మొత్తం 528 ఫాస్ట్రాక్ కేసులు గుర్తించగా అందులో 7 కేసులకు నేరస్తులకు కోర్టులు శిక్ష విధించాయన్నారు. ఈ యేడాది 10135 యుఐ కేసులు నమోదు కాగా, 13.22 శాతం తగ్గుదల నమోదైందని, లోక్ అదాలత్ ద్వారా మొత్తం 3,923కేసులు పరిష్కరించామని, అందులో 1940 పిట్టీ కేసులు పరిష్కారమయ్యా యన్నారు. యేడాది స్పందనలో 2,854 ఫిర్యాదుల స్వీకరించగా, 2829 ఫిర్యాదులు పరిష్కరించడం జరిగిందన్నారు. 667 ఫిర్యాదులలో 346 ఫోన్‌లనురికవరీ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన వారి పోలీస్‌కుటుంబాలకురాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని, డిజిపి ఆదేవాలతో వెల్ఫేర్ ఫండ్ కింద వారికి ఆర్థిక సమాయసహకారాలు అందించి ఆదుకుంటున్నామనాఱ్ఱ. వారిలో మెరిట్ స్కాలర్‌షిప్ క్రింద పదో తరగతి నుండి ఇంటర్, డిగ్రీ, ఐఐటి, ఎంబిబిఎస్ కొరకు చదువుకునే పోలీస్ పిల్లలకు వెల్ఫేర్ ఫండ్ క్రింద స్కాలర్‌షిప్‌లు అందజేశామన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ , ఫైరింగ్ రేంజ్ కొరకు అభివృద్ధి పనులు, కమాన్ రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి మెడికల్ అండ్ బ్లడ్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఈ యేడాది నూతన జిల్లాలో పోలీసులకు స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్‌పి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు వాసుదేవన్, శ్రీనివాసులు, శ్రీలత, కంజక్షన్, హుస్సేన్ పీరా, ఎస్‌బి సిఐ డిఆర్‌బి సిఐలు, రవీంద్రారెడ్డి, శ్రీహర్ష, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్,నాగా ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

మ్యాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిగా నిషేధించాలి
- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

హాజరైన సంబంధిత అధికారులు దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో మ్యాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిగా నిషేధించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం 2013 చట్టంలోని నియమాలు, స్కావెంజర్ల పునరా వాసంపై కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుఆమర్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్‌ఓ కొండయ్య, కమిటీ సభ్యులు మున్సిపాలిటీ కమీషనర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మ్యానువల్ స్కావెంజింగ్‌కు ఏ వ్యక్తిని నియమించరాదని, 2013 చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి ఇలాంటి పనులు ఎవరైనా వ్యక్తిని లేదా ఏజెన్సీని వాడుకుంటే పై చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష, రూ.లక్ష జరిమాన విధించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌజులు, బూట్లు, మాస్కులు సరఫరా చేయాలని, సఫాయి చర్మకారులకు 1 మందికి రుణాలు అందజేయడానికి డిఎల్‌ఆర్‌సి సమావేశంలో తీర్మాణించడం జరిగిందన్నారు. మ్యాన్యువల్ స్కావెంజర్లు వారిపై ఆధారపడిన వారికి రెండు సంవత్సరాల వరకు రూ.3 వేల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తూ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారని, స్వయంఉపాధి పొందడానికి రూ.5 లక్షల వరకు మూలధన సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు.

ఈ మొత్తాన్ని పారిశుద్ధ్య సంబం ధిత ప్రాజెక్టులకు కూడా ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. గుర్తింపు పొందిన మ్యాన్యువల్ స్కావెంజర్ల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఎబిపిఎంజెఎవై) క్రింద ఆరోగ్యబీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, నాగలక్ష్మి, లక్ష్మినారాయణ, వెంకటేశు, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామ పిడి విజయేంద్రప్రసాద్, ఆర్‌డిఓలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం సురేష్ రెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పర్యటన

తాడిమర్రి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి తమ దృష్టికి తేవాలంటూ ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శనివారం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే దాడి తోట గ్రామాన్ని చేరుకున్న ఎమ్మెల్యేకి గ్రామప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాన్ని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రజలకు ఉపయోగపడుతున్నాయి అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిల్లకొండాయి పల్లి గ్రామానికి చేరుకుని గ్రామంలో పర్యటించారు. విద్యుత్ సమస్యపై పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆయన అప్పటికప్పుడే ఎస్ఈతో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాటిల్ భువనేశ్వ ర్‌రెడ్డి, మాజీ సర్పంచు కాంట్రాక్టర్ అశ్వర్థు, సచివాలయాల కన్వీనర్లు సాయినాథ్‌రెడ్డి, ఎల్ఐసి మాధవరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బేల్దారి రామాంజినేయులు, మోదుగుల కుంట రామకృష్ణారెడ్డి, మద్దెల చెరువు కేశవరెడ్డి, బిఎల్ ఆదినారాయణరెడ్డి, దాడితోట సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్‌సిపి అభిమానులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

దాడితోటలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎన్నికల ఇచ్చిన హామీలను అమ